తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
22. 03. 2024
పేజీలు : 08






# జోరుగా బెల్ట్ దందా

**అధికారులతో కుమ్మక్కై షాపుల నిర్వాహకుల లోపాయకారి ఒప్పందాలు**

**వ్యాపారం మూడు పువ్వులు.. ఆరు కాయలుగా విస్తరణ**

**బిచ్కుంద మార్చి (జనంసాక్షి):** అక్రమ మద్యం వ్యాపారం, బెల్ట్ షాపులుపై నిఘా పెట్టాల్సిన అధికారులు, సిబ్బంది లోపాయికారీగా బెల్ట్‌షాపుల నిర్వాహకులతో సంబంధాలు పెట్టుకుంటున్నట్లు జనం ఆరోపిస్తున్నారు. దీంతో బెల్ట్ షాపుల నిర్వాహకుల వ్యవహారం మూడు ఫుల్లులు, ఆరు క్వార్టర్‌లుగా మారింది. ఫలితం గా బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. బిచ్కుంద మండలంతో పాటు నియోజకవర్గంలో గ్రామగ్రామాన బెల్ట్ షాపులు విచ్చలవిడిగా పెరిగిపోయాయి. ప్రభుత్వ మద్యం దుకాణాలలో పనిచేసే సిబ్బందే నేరుగా బెల్ట్‌షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారు. పదుల సంఖ్యలో బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. ఇవి చాలవన్నట్లు ప్రభుత్వ మద్యం దుకాణాలకు పక్కనే టిఫిన్ సెంటర్ లు మద్యం సేవించటానికి కేంద్రాలుగా మారాయి. బహిరంగంగానే మద్యం సేవిస్తున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులకు తెలిసినా పట్టించుకోకపోవటం విమర్శలకు తావిస్తుంది. అధికారులకు సైతం వాటాలు ఉన్నాయనటంలో ఎలాంటి సందేహం లేదని పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులు కట్టడి చేయాలని, చేతివాటం ప్రదర్శించే సిబ్బందిపై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి .. ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఎస్పీ అఖిల్ మహాజన్ ఆకస్మిక తనిఖీ**

**ముస్తాబాద్ మార్చి 21 (జనంసాక్షి):**ముస్తాబద్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్. గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూ కోల్ట్ టీమ్‌లు 24 గంటలపాటు ముమ్మరంగా గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు.లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ .పోలీస్ అధికారులు,సిబ్బంది నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు



తెలపాలన్నారు.పోలీస్ సిబ్బందికి కేటాయించిన గ్రామాలను తరచు పర్యటిస్తూ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు. ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలో వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముస్తాబద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి సిబ్బంది డ్యూటీ రిజిస్టర్, వాహనాల తనిఖీ రిజిస్టర్ తనిఖీ

మిగతా 2లో..

# బీజేపీ మతతత్వ పార్టీ

**మాదిగలు ఆ పార్టీకి ఓటేయొద్దు : రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిడమర్తి రవి**

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో మాదిగ జె. ఏ. సి జిల్లా అధ్యక్షులు అక్కపాక సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మాదిగలకు తెలంగాణ రాష్ట్రంలో 12 శాతం రిజర్వేషన్ సాధన కొరకై గురువారం మాదిగల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాదిగ జే. ఏ. సి వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర ఎస్సి కార్పొరేషన్ మాజీ చైర్మన్ డా.పిసమర్తి రవి హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని జనాభా దామాషా ప్రాతిపతికన తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ కేంద్రప్రభుత్వం తీవ్రంగా మాదిగలను మోసం చేసే దిశగా మోసపూరితమైన మాదిగల ఏబిసిడి అంశం ముందుంచి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగల ఓట్లు వేయించుకుని గెలవాలని చూస్తుందని మాదిగలు వారి మాటలు నమ్మవద్దని బిజెపి మరల కేంద్రంలో అధికారంలోకి వస్తే మనకున్న రిజర్వేషన్లు మొత్తం ఎత్తివేయడం ఖాయమని ఆరోపించారు. మనకు కావలసినది తెలంగాణ రాష్ట్రంలో మాదిగల దామాషా ప్రకారం 12 శాతం రిజర్వేషన్లు కలిగిన వర్గీకరణ మనకు జరగాలి కాబట్టి మనం రాబోవు పార్లమెంట్



లో బిజెపి ని తెలంగాణ లో ఖతం చేయడమే మాదిగల లక్ష్యమని దానిలో భాగంగానే రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గాలలో తిరుగుతూ మాదిగల ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ తిరుగుతున్నట్లు వారు తెలిపారు. వచ్చే పార్లమెంట్ లో మాదిగల జనాభా ను దృష్టిలో ఉంచుకొని పార్లమెంట్ స్థానాలు మాదిగలకు కల్పించాలని వారు ఆయా పార్టీలను కోరారు.ఎమ్ హెచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మైస ఉపేందర్,అక్కపాక తిరుపతి,తగరం శంకర్ లాల్, మంథని సత్యం, బూడిద శంకర్, మంథని లక్ష్మణ్, దుబ్బయ్య లతో పాటు మాదిగ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# బ్రహ్మోత్సవాలకు వేళాయె..

**వేడుకలకు సిద్ధమైన లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం**

**ఇబ్రహింపట్నంలోని ఆలయంలో విస్తృత ఏర్పాట్లు**

**కొలిచినవారికి కొంగు బంగారంగా నిలుస్తున్న వెంకటేశ్వర స్వామి**

**ఇబ్రహింపట్నం (జనంసాక్షి):** ఇబ్రహింపట్నం లోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం ఐదు వందల ఏళ్లనాటి ప్రాచీన ఆలయంగా ప్రసిద్ధి చెందింది. రాతితో ఏర్పాటు చేయబడి ఆలయ గర్భాలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామివారి మూలవిరాట్ ముడుమిటర్ల పోడవుతోపాటు స్వామివారి కుడి భాగాన గోదాదేవి అమ్మవారి రెండుమిటర్ల, స్వామివారి ఎడమ భాగాన రామనుజులవారి రాతి విగ్రహాలు కొలువుదీరి ఉన్నాయి. ఈ ఆలయంలో 12 మంది ఆళ్వారులు, సాలగ్రామాలు, గర్భాలయం పైన పద్మవ్యూహం తో రాతితో చెక్కబడ్డాయి. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామం లో అతి పురాతన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయం గోదావరి నది తీరాన ఉంది. ఈ ఆలయం ప్రతి సంవత్సరం వార్షికంగా హోలీ కి మూడు రోజుల ముందు నుండి దేవాలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీ గ్రామ ప్రజల సహాయ సహకారాలతో ఉత్సవాలు జరుగుతాయి. కొన్ని సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ యజ్ఞార్చకులు చక్రపాణి వాసుదేవాచార్యులు ,చక్రపాణి నరసింహామూర్తి చార్యులు లచేతుల మిదుగా ఆలయంలో స్వామివారికి అభిషేకాలు, యజ్ఞము, ఆలయ బలిహరణం కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాస్ చార్యులు,మంత్రరాజం జానకిరామచార్యుల చే నిర్వహిస్తారు. ఈ ఆలయ ప్రాంగణంలో నవగ్రహ మండపం ,యజ్ఞ మండపము, కళ్యాణ మండపము, తులసి కోట, శివపార్వతుల ప్రతిరూపమైన

మిగతా 2లో..

## అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను వినియోగించుకోవాలి

**శంకరపట్నం(జనంసాక్షి):** చిన్నారుల పెంపకంలో స్త్రీలతో పాటు పురుషులు కూడా తమ వంతు పాలుపం చుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ఐసిడిఎస్ సిడిపిఓ సబితా అన్నారు. గురువారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరా పట్నం మండలంలోని కేశవపట్నం చింతలపల్లి గ్రామాల్లో పోషన్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించి పోషకాహారం పై మహిళలకు పురుషులకు చిన్నారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్స్ మాట్లాడు తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు, చిన్నారులకు రక్తహీనత తగ్గించేందుకు, మహిళా శిశు సంక్షేమ శాఖ ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషకాహారాన్ని అందిస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరూ అంగన్వాడి సేవలను వినియోగించుకొని ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని పొంది ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలని, చిన్నారుల ఎదుగుదల కోసం పురుషులు కూడా మహిళలకు పౌష్టిక ఆహారం తయారీలో తమ వంతు సహాయ సహకారాన్ని మహిళలకు అందించాలని సూచించారు. మహిళలకు పౌష్టిక ఆహార తయారీ కోసం తమ వంతు సహాయ సహకారాలు అందించాలని పురుషులకు వంటలపై పోటీ పరీక్షలు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించి బహుమతులు అందజేసినట్లు సిడిపిఓ సబితా తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్స్ కవిత, స్రవంతి, ఆయుర్వేద డాక్టర్ సంధ్య, అంగన్వాడీ టీచర్లు. ఆయాలు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీటీసికి వినోద్ కుమార్ పరామర్శ



**రామడుగు(జనంసాక్షి):** మాతృవియోగంతో బాధపడు తున్న రామడుగు మండల జడ్పీటీసి మారు కొండ క్రిష్ణారెడ్డిని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ వెంకట్రావుపల్లిలోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవి.రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సి నారదాసు లక్ష్మణ్ రావు, పీఏసీఎస్ చైర్మన్ వీర్ల వేంకటేశ్వర్ రావు, మానకొండూర్ జడ్పీటీసి శేఖర్ గౌడ్, చీటి రాజేందర్ రావు, జక్కుల నాగరాజు యాదవ్,సాయికృష్ణ తదితరులు ఉన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని అపహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

**తెలంగాణ రాష్ట్ర రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పాలడుగుల కనకయ్య..**

**గోదావరిఖని, మార్చి 21, (జనంసాక్షి):** మల్కాజిగిరి జిల్లాలోని జ్యోతి నగర్ దోబిగాట్ దగ్గర ఏర్పాటైన చిట్యాలఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండుగలువిగ్రాహాన్ని,దొంగిలించడం, యావత్ తెలంగాణలోని, బహుజనులందరిని అవమానించడం, జరగింది ఇట్టి విశయం పై అక్కడి ప్రభుత్వఅధికారులు త్వరలోనే దుండు గలను గుర్తించి అరెస్ట్ చేసి వారిని శిక్షించాలని, తెలంగాణా రజక సంఘాలా సమన్వయకమిటీ రాష్ట్ర కో కన్వీనర్ పాలడుగుల కనకయ్య పెద్దపెల్లి జిల్లా ఇంచార్జ్ డిమాండు చేశారు. లేని ఎడల జిల్లాలవారీగా రాష్ట్రా వ్యాప్తంగా ఆందోళన చేస్తామని అన్నారు.

# బ్రహ్మోత్సవాలకు వేళాయె..



రావి,వేప,ఉసిరి చెట్లు భక్తుల పుజలు అందుకుంటున్నాయి. ఈ ఆలయానికి కోరిన కోరికలు తీర్చే దేవుడిగా ప్రసిద్ధి చెంది ఉమ్మడి కరీంనగర్ ,ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల నుండి బ్రహ్మోత్సవాలకు వేలాది సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలను ఆలయ కమిటీ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో ఉత్సవాలకు ఎర్పాట్లు పుర్తిచేసి భక్తులకు అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి బ్రహోత్సవాలకు సిద్ధంగా చేశారు

**భక్తులకు కొంగు బంగారంగా వెంకటేశ్వర స్వామివారు**

**- మంత్ర రాజం శ్రీనివాసు చార్యులు ఆలయ అర్చకుడు**

దాదాపు5వందల సవత్సరాల క్రితం పుర్వికులు నిర్మించిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఐదు వందల సంవత్సరాల చరిత్ర ఉన్నట్లు పండితులు అంచవేశారు. ఈ ఆలయానికి వచ్చి మొక్కులు చెల్లించుకున్నావారికీ వారు అనుకున్న కోరికలు నెరవేర్చే దేవుడిగా ప్రసిద్ధి చెందింది. దింతో భక్తుల తాకిడి






పెరిగింది. గ్రామస్తుల సహకారంతో బ్రహోత్సవాలు ఆలయ కమిటీ చైర్మన్ ఆరె నరేంధర్ప్రతి సవత్సరం శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారి బ్రహోత్సవాలు గ్రామస్తుల,భక్తుల సహకారం తో జరుగుతున్నాయి. అనదిగా బ్రహోత్సవాలు మూడురోజులపాటు సాగుతున్నయి భక్తులకు అరధ్యదైవం కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనం ఇస్తున్నారు.

# అనుములకి ఎనుములకి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారు

### సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం : ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**జనంసాక్షి:** బీఆర్ఎస్ సోషల్ మీడియా సభ్యులు సీఎం రేవంత్ రెడ్డిపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, అనుములకి ఎనుములకి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారంటూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిత్రపురి సొసైటీలో జరిగిన అవినీతికి సీఎం రేవంత్ రెడ్డికి ఏంటి సంబంధమని ఆయన ప్రశ్నించారు. ఎప్పుడైనా రేవంత్ సోదరులో మహేంద్ర రెడ్డి అనే పేరు విన్నారా..? అని ఆయన ప్రశ్నించారు. నిజంగా మీ దగ్గర ఆధారాలు ఉంటే ప్రభుత్వానికి ఇవ్వండి తప్పకుండా వారిపై మా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిజంగా తప్పు చేస్తే మా కాంగ్రెస్ ప్రభుత్వం ఎవరిని వదిలిపెట్టదన్నారు. కానీ అనవసరంగా కావాలని ఆరోపణలు చేస్తే చూస్తూ ఉరుకోమని, బీఆర్ఎస్ కి చిత్తశుద్ధి ఉంటే మిరే కదా గతంలో ప్రభుత్వం ఉంది మరి ఎందుకు చర్యలు తీసుకోలేదు..? అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..'అసలు బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నపుడు మేము ఏమి చేయలేదు అన్నట్లు మాట్లాడుతున్నారు. గతంలో మీడియా ను ,సోషల్ మీడియా ను బీఆర్ఎస్ కేసీఆర్ ఎలా అణిచివేశారో అందరికి తెలుసు. హుజురాబాద్ లో నా ఫోన్ తీసుకొని కేస్ పెట్టింది మర్చిపోయారు. పంటకు గిట్టుబాటు ధర ఇవ్వాలని కోరిన మిర్చి రైతులకు సంకెళ్లు వేసిన సంఘటన అప్పుడే మర్చిపోయారా.. ప్రభుత్వం చేసిన తప్పులను ఎత్తి చూపుతారని ధర్నా చౌక్ ఎత్తేసిన్నపుడు మాట్లాడని వారు ఇప్పుడు మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఇంట్లోకి వచ్చి అరెస్ట్ లు చేసిన సంఘటనలు మర్చిపోయారా.. నేను మాజీ సీఎం కేసీఆర్ గారి పుట్టిన రోజు చేస్తే.ఒక గాడిదకు ఫోటో వేస్తే గడిగా దొంగతనం జరిగిందని సుమోటోగా కేసులు పెట్టారు. నేను చేసిన కార్యక్రమం ఒకదగ్గరైతే సుమోటోగా రెండు చోట్లా కేసులు పెట్టారు. పోలీస్ స్టేషన్ తీసుకెళ్ళకుండా ఒక అధికారి ఇంటిపై రూమ్ లో లాక్ చేసి పెట్టారు. ఈ రోజు మీ పోస్ట్ పై ఫిర్యాదు చేస్తూ పోలీసులు వారిపని వారు చేశారు. మాది ప్రజా ప్రభుత్వం మీ బీఆర్ఎస్ల కాదు.. తప్పు చేసింది ఎవరైనా ఉరుకొము. కానీ ఆధారాలతో రండి ఊరికే బురదజల్లే ప్రయత్నం చేస్తే మాత్రం చూస్తూ ఉరుకొము. మేము బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ లుగా ఉన్నాము ఏమైనా మాట్లాడొచ్చు అంటే కుదరదు లేనిపోని ఆరోపణలు చేస్తే ప్రభుత్వం చూస్తూ ఉరుకోదు తనపని తను చేసుకుపోతుంది. భజనలు చేయడం మానుకోండి. అనవసరంగా మా సీఎం గారి పై లేనిపోని ఆరోపణలు చేస్తే వదిలిపెట్టము. క్రిశాంక్ అన్న మీరు ఎప్పుడు మాలగా చెప్పలేదు. నేను మీడియా ముందు చెప్తున్నాను ఆధారాలు తీసుకొని అమరవీరుల స్థూపం వద్దకు రండి. డీజీపీ ఆఫీస్ కు వెళ్దాం..ఎవరు తప్పు చేసిన చర్యలు తీసుకుంటారు. క్రిశాంక్ అన్న కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇద్దరం కలిసి ఉద్యమాలు చేస్తే ఇద్దరి పై కేసులు పెట్టిన విషయం మర్చిపోయారా.. అవస్తవాలు చెప్పడం మానుకోండి.. మీరు కేటీఆర్ ,కవిత ఆ కుటుంబం మెప్పు పొందలనుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి జరుగాకపోయి జరిగిందని చెప్పుకోండి భజనలు చేయడం మానుకోండి. అనవసరంగా మా సీఎం పై లేనిపోని ఆరోపణలు చేస్తే వదిలిపెట్టము. క్రిశాంక్ అన్న మీరు ఎప్పుడు మాలగా చెప్పలేదు. నేను మీడియా ముందు చెప్తున్నాను ఆధారాలు తీసుకొని అమరవీరుల స్థూపం వద్దకు రండి. డీజీపీ ఆఫీస్ కు వెళ్దాం..ఎవరు తప్పు చేసిన చర్యలు తీసుకుంటారు. క్రిశాంక్ అన్న కాంగ్రెస్ లో ఉన్నపుడు ఇద్దరం కలిసి ఉద్యమాలు చేస్తే ఇద్దరి పై కేసులు పెట్టిన విషయం మర్చిపోయారా.. అవస్తవాలు చెప్పడం మానుకోండి.. మీరు కేటీఆర్ ,కవిత ఆ కుటుంబం మెప్పు పొందలనుకుంటే బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఎలాంటి అభివృద్ధి జరుగాకపోయి జరిగిందని చెప్పుకోండి. . మీకు కావాల్సిన ఎమ్మెల్యే టికెట్ కోసం ఇలా మా ప్రభుత్వం పై అవస్తవాలు మాట్లాడడం మానుకోండి. కానీ మా సీఎం గారికి పై అనవసరంగా ఆరోపణలు చేయకండి. ఇలా అనవసరమైన ఆరోపణలు సోషల్ మీడియా లో చేస్తే ప్రభుత్వం తన పని తాను చేసుకొనిపోతుంది.' అని వ్యాఖ్యానించారు.



## ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయిని సన్మానించిన జగిత్యాల గంగపుత్రులు

**జగిత్యాల బ్యూరో, మార్చ్ 20,(జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ గా యువజన కాంగ్రెస్ నాయకులు మెట్టు సాయి కుమార్ గంగపుత్ర నియమితులైన సందర్భంగా బుధవారం నాడు ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ డైరెక్టర్ కల్లేడ గంగాధర్, జగిత్యాల జిల్లా గంగపుత్ర ప్రధాన కార్యదర్శి , మాజీ సర్పంచ్ పోరుమల్ల రవి, కల్లెడ వినోద్ లు గాంధీ భవన్ లోని కార్యలయం లో కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించి, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జగిత్యాల జిల్లా లో పలు గ్రామాల సొసైటీ సభ్యత్వాలు , చెరువు ల సమస్య లను పరిష్కరించాలని కోరారు .అనంతరం మెట్టు సాయి కుమార్ మాట్లాడుతు మత్స్యకారుల అభివృద్ధికి కట్టుబడి వున్నామని ప్రత్యేక పథకాలు రూపొందిస్తామని తెలిపారు.

## పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలి

**- ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి**

**- ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

చేసారు.అనంతరం చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తో మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.అక్రమ మద్యం, డబ్బు ,ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విలువైన వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు.ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందన్నారు.ఎస్పీ గారి వెంట సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ శేఖర్ రెడ్డి పోలీస్ ,సిబ్బంది ఉన్నారు.

## జెడ్పీ చైర్మన్ పుట్టమధును కలిసిన దాసరి ఉష

**మంథని(జనంసాక్షి):** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ స్వగృహమైన రాజ గృహ లో ఇటీవల బీఎస్పీ పార్టీ నుండి భీఆర్ఎస్ పార్టీలో చేరిన దాసరి ఉష గురువారం జడ్పీ చైర్మన్ కు పుష్ప గుచ్చాన్ని అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు.



## మున్సిపల్ పరిధిలోని ఇంటి పన్నులు పూర్తిస్థాయిలో తగ్గించాలని మంత్రి శ్రీధర్ బాబును కలిసిన అన్నయ్య గౌడ్



**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :** గత టీఆర్ఎస్ ప్రభుత్వం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్నులు విపరీతంగా పెంచి ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారని వెంటనే ఇంటి పన్నులు ప్రజలకు అందు బాటులో ఉండే విధంగా సవరిం చాలని మాజీ ఉమ్మడి జిల్లా సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ ఇప్పుడు ఉన్నటువంటి ఇంటి పన్ను టాక్స్ ను0.12 శాతం తగ్గిస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని వినతిపత్రంలో పేర్కొన్నారు. అంతేకాకుండా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలో ఇంటి పన్ను తగ్గించడం వలన ప్రభుత్వానికి ఎలాంటి నష్టం ఉండదని తెలిపారు. జీవో ఎంఎస్ నెంబర్ 230 2020 మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రెటరీ జారీచేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు పరచాలని అన్నయ్య గౌడ్ వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఉప్పల అంజనేయ ప్రసాద్ తోపాటు జిల్లా పరిషత్ సభ్యురాలు మినుపాల స్వరూప ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంటు టికెట్ ను మాదిగలకే కేటాయించాలి



**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికే కేటాయించాలని అంబేద్కర్ సంఘం సీనియర్ నేత మామిడిపల్లి బాపయ్య కోటగిరి పాపయ్య సంకెనపల్లి లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు. గతంలో పార్టీకి విధేయులుగా ఉన్న వారికే అధికారంలో ఉన్నా లేకున్నా కష్టకాలంలో పార్టీకి పనిచేసిన వారికే టికెట్ కేటాయిస్తానని మాట తప్పడం ఎంతవరకు సమంజసం ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో అర్హత ఉండి కూడా పార్లమెంట్ టికెట్ నిరాకరించడం డబ్బుల పేరుతో గురిచేయడం తగదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సామాజిక మాదిగ వర్గానికి అండగా ఉండాలని కోరారు. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఎస్సీ మాదిగ సామాజిక వర్గ ఓటర్లు మూడు లక్షల వరకు ఉన్నారని మాదిగకు టికెట్ కేటాయిస్తే విజయం సాధిస్తారని తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి చెందినఉట్ల వరప్రసాద్ పెద్దపల్లి పార్లమెంటు టిక్కెట్టును ఆశిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి విధేయుడుగా పనిచేసిన గుర్తింపుతో పాటు కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేశారని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించి పెద్దపల్లి పార్లమెంటు టికెట్ ను ఎస్సీ మాదిగ సామాజిక వర్గానికి చెందిన నేతకే కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. లేనియెడల మాదిగ జాతికే కాంగ్రెస్ పార్టీ ద్రోహం చేసినట్లు అవుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహెూత్సవం



**సుల్తానాబాద్,మార్చి 21(జనం సాక్షి) :** సుల్తానాబాద్ పట్టణ స్వర్ణ కార సంఘ భవనంలో జరిగిన స్వర్ణకార సంఘ ఎన్నికలలో భాగం గా అధ్యక్షులుగా పొలాస సత్యనా రాయణ ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావు (పెద్దన్న) గ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరి గిం ది. పట్టణ స్వర్ణకార సంఘ భవనం నందు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఘన ంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం అధ్యక్షులు పొలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్ రావు, పెద్దన్న, కోశాధికారి కనపర్తి భాస్కరాచారి వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి గౌరవాధ్యక్షులు బొజ్జ శంకరయ్య ఉపాధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచారి సహాయ కార్యదర్శి వెంకటస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్, కార్యవర్గ సభ్యులచే పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు మారు శ్రీనివాస్ , ప్రధాన కార్యదర్శి రామోజు రాజు ధ్రువీకరణ పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కందుకూరి పూర్ణాచారి గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నరసయ్య, కట్ట సదానందం, రంగు శ్రీనివాస్ ,రాజు, ముఖ్య నాయకులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు అందరూ పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించడం జరిగింది.

# అంతర్ పంటల సాగు ద్వారా మంచి ఆదాయ

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :** ఆయిల్ పామ్ సాగు ద్వారా మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో మంచి ఆదాయం లభిస్తుందని, అంతర పంటల సాగు పటిష్టంగా చేసే విధంగా అవసరమైన సహాయ, సహకారాలు వ్యవసాయ, ఉద్యనవన శాఖల ద్వారా అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులకు తెలిపారు. గురువారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటించి ఆయిల్ పామ్ తోటలో వేసిన అంతర పంటలను పరిశీలించి, రైతులతో చర్చించి అంతర పంటల వలనకలుగుతున్న లాభాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ కు పంట వివరాలను తెలియజేశారు. దాదాపు 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట వేసి రెండు సంవత్సరాలు దాటిందని, వచ్చే సంవత్సరం దిగుబడి ఆశించే విధంగా ఉన్నదని తెలిపారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ప్లాంట్ రాచపల్లిలో తొందరగా ప్రారంభిస్తే మిగతా రైతులలో నమ్మకం కలిగి చాలా మంది ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని, మరింత ఎక్కువగా సాగు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి పర్యటన రెండు రోజులు నిర్వహించాలని రైతులు కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతులకు సంపూర్ణంగా సహాయ, సహకారాలు అందిస్తామని ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామా ్నయంగా ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు లాభాలు, ప్రభుత్వం కల్పించే సబ్సిడీల పై వ్యవసాయ విస్తరణ అధికారులు విస్తృతప్రచారం నిర్వహిస్తారని, అదే సమయంలో రైతులు సైతం ఇతరులకు ఆయిల్ పామ్ సాగుతో వచ్చే లాభాల గురించి వివరించాలని కలెక్టర్ కోరారు. ఆయిల్ పామ్ సాగు అంతర పంటలలో కోకో, తమలపాకు మొదలగు వాణిజ్య పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా అధిక లాభం వచ్చే అంతర పంటలు, వాటి సాగు అవసరమైన నేల, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని, రైతులు పండించే అంతర పంటలకు మంచి మార్కెటింగ్ ఉండే దిశగా అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు. భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చని, ఈ అంశాన్ని రైతులు వినియోగి ంచుకోవాలని కలెక్టర్ కోరారు. ధరణి ద్వారా రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంట ున్నా మని, 90శాతం మేర సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, కోర్టు కేసుల్లో ఉన్న భూ వివాదాలు మాత్రమే పెండింగ్ లో ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో క్షేత్రస్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అక్రమ ఇసుక రవా ణాను వెంటనే నియంత్రిస్తామని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉదా ్యనవన శాఖ అధికారిరైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను పెంచే విధంగా కొత్త పాలకవర్గం పరిపాలన అందించాలి



### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

### మంత్రి దుద్దిళ్లను కలిసిన మంథని మున్సిపల్ నూతన పాలకవర్గం

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ అవిశ్వాస పర్వాన్ని విజయవంతం చేసి, మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఎన్నికయిన చైర్మన్ వైస్ చైర్మన్లు,కౌన్సిలర్ల ను,సహకరించిన ఇతర నాయకులను రాష్ట్ర మంత్రి , మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అభినందించారు. గురువారం హైదరాబాద్ ఆదర్శ నగర్ లోని న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో జరిగిన ప్రత్యేక కార్ర్యమంలో మంత్రి శ్రీధర్ బాబు మంథని మున్సిపల్ నూతన చైర్మన్ పెంద్రు రమాదేవి, వైస్ చైర్మన్ సీపతి బానయ్య లకు, సహకారం అందించిన కౌన్సిలర్ల కు, అవిశ్వాసం మొదటి నుండి చైర్మన్ ఎన్నిక వరకు కృషి చేసిన ఇనుముల సతీష్ ,ఉప్పట్ల శ్రీనివాస్ కు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. నూతన పాలక వర్గం సహకారంతో రాబోయే రోజుల్లో మంథనిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని, మొన్నటి పార్లమెంట్ ఎన్నికల కోడ్ కు ఒకటి రెండు రోజుల ముందే మంథని పట్టణ అభివృద్ధి కోసం 22 కోట్ల రూపాయల నిధులు విడుదల కావడం జరిగిందని, ఎన్నికలు ముగిసిన అనంతరం పనులను యుద్ధ ప్రాతిపదికన చేసే విధంగా చైర్మన్,వైస్ చైర్మన్ లు, కౌన్సిలర్స్ కృషి చేయాలని కోరారు. పట్టణ ప్రజలు కోరుకునే ఆదర్శ వంతమైన, నీతిమంతమైన పరిపాలన అందిస్తామని, కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ట ను పెంచే విధంగా కొత్త పాలక వర్గం పరిపాలన ఉండాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకి మంథని మున్సిపల్ నూతన పాలక మండలి పూల బొకే ఇచ్చి శాలువాతో సత్కరించి,అవిశ్వాసం కు సంపూర్ణ మద్దతు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా అవిశ్వాసం నోటీసు నుండి మొన్నటి నూతన ఛైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక వరకు దాదాపు 50 రోజుల పాటు కష్టపడి పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల్ సతీష్ కు , ఉప్పట్ల శ్రీనివాస్ కు ,ముస్కుల లోకేందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి లకు మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో ధన్యవాదాలు తెలిపిన శాలువా తో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పెద్దపల్లి మాజీ ఎం.పి. శ్రీమతి చెలిమల సుగుణ కుమారి,మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి,వైస్ చైర్మన్ సీపతి బానయ్య, కౌన్సిలర్స్ వేముల లక్ష్మి, కొట్టే పద్మ, నక్క నాగేంద్ర వి.కె.రవి, చొప్పకట్ల హనుమంతు,కుర్ర లింగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇనుముల సతీష్ , ఉప్పట్ల శ్రీనివాస్,గుండా పాపారావు, వేముల సమ్మయ్య,కొట్టే రమేష్,నక్క శంకర్, ముస్కుల లోకేంధర్ రెడ్డి,సంతోష్ రెడ్డి, లోకే రాము,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలి

## అదనపు కలెక్టర్ జీ.వి. శ్యామ్ ప్రసాద్ లాల్



**పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) :** ఖరీఫ్ 2023-24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30 లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరీఫ్ 2023-24 సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు.సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ ఎం.శ్రీకాంత్ రెడ్డి, డి.టి. సి.ఎస్., రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7,705 మంది విద్యార్థులు హాజరు

## డి.ఈ.ఓ. డి.మాధవి



**పెద్దపల్లి.మార్చి 21(జనంసాక్షి) :** జిల్లాలో గురువారం నిర్వహించిన పదవ తరగతి ఇంగ్లీష్ పరీక్షకు 7,705 మంది విద్యార్థులు హాజరు అయినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి ఒక ప్రకటనలో తెలిపారు.3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 16 సెంటర్లను, డీఈఓ 5 పరీక్ష కేంద్రాలను పరిశీలించడం జరిగిందని, ఇట్టి పరీక్షలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని, 7,717 మంది విద్యార్థులకు గాను 7,705 మంది విద్యార్థులు ఇంగ్లీష్ పరీక్షకు హాజరైనారని, 99.8 హాజరు శాతం నమోదు అయినట్లు, అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్ష ప్రశాంతంగా డి.ఈ.ఓ. మాధవి ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎల్లమ్మ పట్నాలకు హాజరై

## అమ్మవారిని దర్శించుకున్న



మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు దారబోయిన నరసింహ యాదవ్

పెద్దపల్లి,మార్చి 21(జనంసాక్షి) : జూలపల్లి మండల కేంద్రంలో గురువారం గుంటి వారి ఎల్లమ్మ పట్నాల సందర్భంగా వారి ఆహ్వానం మేరకు హాజరై అమ్మ వారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు,జూలపల్లి మాజీ సర్పంచ్ దారబోయిన నరసింహ యాదవ్ .ఈ కార్యక్రమంలో కమిటీ ఛైర్మెన్ గుంటి ఐలయ్య,వైస్ చైర్మన్ గుంటి శంకర్, క్యాషియర్ గుంటి రాయమల్లు,కార్యవర్గ సభ్యులు గుంటి అశోక్, గుంటి బీరయ్య, గుంటి వీరేశం, బండారి తిరుపతి కాంగ్రెస్ నాయకులు కొమ్మ పోచాలు మరియు కుర్మ సంఘం పెద్దలు, యువకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి



**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :** బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో రిసోర్స్ పర్సన్ మెప్మా సిబ్బంది లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రిసోర్స్ పర్సన్స్ మెప్మా సిబ్బందితో మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని రుణాలు పొందిన వారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని ఒకసారి అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందే అవకాశం పోతుందని బ్యాంకులో పొందిన రుణాలను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలని అన్నారు ఇట్టి రుణాలు మర్చి 31 వ తేదీ లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మా లు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఎం సి మౌనిక బ్యాంకు అధికారులు వంశీ ఫాతిమా మెప్మా ఆర్ పిలు పలువురు పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఔషధాన్ని పంపిణీ



**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :** జ్ఞాపక శక్తిని రోగ నిరోధక శక్తిని మేధాశక్తిని పెంపొందించే ఆయుర్వేద ఔషధాన్ని వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో గురువారం పంపిణీ చేశారు. స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ బాలాజీ రావు ప్రారంభించారు.చిన్న జీయర్ వారి ఆశ్రమంలోని ఆయుర్వేద ఆసుపత్రి నుంచి తయారు చేయబడిన ఈ ఔషధం జీరో వయస్సు నుంచి 16 ఏళ్ల వయసు గల పిల్లలకు పంపిణి చేశారు.పరిగడుపున పిల్లలకు ఈ ఔషధం వేయించడం వలన రోగ నిరోధక శక్తి జ్ఞాపకశక్తి మేధాశక్తి పెంపొందించబడుతుందని, ఆలోచనలు మెరుగుపరుస్తాయని, అలాగే మాటలు సక్రమంగా రాని వారికి సహాయపడుతుందని వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్, పోదిల్ల రమేష్ తెలిపారు. అలాగే ఆటిజం నుంచి కాపాడుతుందని, జీర్ణక్రియను పెంపొందిస్తుందని వివరించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున ఈ మందును సేవించాలని పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం 21 నెలల పాటు ఈ ఔషధాన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ ఔషధాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చిన్న జీవ స్వామి మంగళాశాసనతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పున్నమినేని స్వరూప, సాదుల సునిత, సౌమిత్రి శ్రావణ్ కుమార్, రంగాచార్యులు, అల్లాడి భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ దగ్గర సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

## మంథని ఆర్డిఓ హనుమా నాయక్




**మంథని, (జనంసాక్షి) :** లోక్ సభ ఎన్నికలలో బాగంగా ఏర్పాటు చేసిన పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్పూర్ జిల్లా సరిహద్దు చెక్ పోస్టు ను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్.డి.ఓ హనుమా నాయక్ గురువారం తనిఖీ చేసి చెక్ పోస్టు సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. చెక్ పోస్ట్ లో నియమించబడిన సిబ్బంది విధులలో అశ్రద్ధ వహిస్తే నిభందనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతీ 8 గంటలకు ఒక టీం చొప్పున మొత్తం (3) టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి టీం లో ఒక మేజిస్ట్రేట్ స్థాయి అధికారి, ఒక హెడ్ కానిస్టేబుల్, ఇద్దరు పోలీసు కానిస్టేబుల్ లను, 1 ఫారెస్ట్, 1 అబ్కారి పోలీసు కానిస్టేబుల్ లను షిఫ్ట్ వారిగా నియమించడం జరిగిందని తెలిపారు. భద్రతా నిమిత్తమై ప్రతీ చెక్ పోస్ట్ లో సి.సి. టి.వి. కెమెరాలను అమర్చడం జరుగుతుందని తెలిపారు.చెక్ పోస్ట్ సిబ్బంది జిల్లా సరిహద్దు నుండి వచ్చి పోయే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని మరియు రూ. 50,000 నగదు కంటే ఎక్కువగా ఉంటె సీజ్ చేయాలని, సీజ్ చేసిన నగదుకు రసీదు ఇవ్వాలని సిబ్బందికి సూచించారు. రూ. 10 లక్షల నగదు కంటే ఎక్కువ నగదు లభ్యమైనచో ఇన్కమ్ టాక్స్ డిపార్ట్మెంట్ వార్కి సదరు నగదు ను అందజేసి కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. సీజ్ చేసిన నగదుకు తగు ఆధారాలు, రసీదులు చూపినచో నిభంధనల క్రమము నగదు రిలీస్ చేస్తామని తెలిపారు. సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద లిక్కరు అక్రమ రవాణా చేస్తే వెంటనే సీజ్ చేసి నిభదనల మేరకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసారు. చెక్ పోస్ట్ లలో నియమించబడిన సిబ్బంది 24 గంటలు చెక్ పోస్ట్ లో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది సదరు చెక్ పోస్ట్ ల వద్ద త్రాగు నీటి సౌకర్యం, పారిశుధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.

# వేణుగోపాల స్వామి ఆలయంలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## సుదర్శన హెూమంలో పాల్గొన్న భక్తులు



**సుల్తానాబాద్,మార్చి 21(జనంసాక్షి) :** సుల్తానాబాద్ స్థానిక శ్రీ వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా కన్నుల పండుగగా జరిగింది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు ఎమ్మెల్యే విజయ రమణారావు మున్సిపల్ చైర్పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు తదితరులు పత్రిక ఆహ్వానితులుగా హాజరయ్యారు బాలయ్య కమిటీ వారు ఎమ్మెల్యేలకు పూర్ణకుంభ స్వాగతం పలికి అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు.కళ్యాణ తంతులో భాగంగా మాలమర్చిని నృత్యానికి పలువురు దంపతులు చేసిన అభినయం అందరిని ఆకట్టుకుంది. గురువారం ఉదయం ఆలయ ఆవరణలోని యాగశాలలో సుదర్శన హెూమం నిర్వహించారు.అనంతరం కూర్చో విగ్రహాలతో భక్తులు ఆలయ మాడవీధుల గుండా ఊరేగించారు. ఆలయంలో అవిగ్రహాలతో ప్రముఖులు నృత్యాలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు శుక్రవారం చక్రస్నానం పుష్పయాగం కార్యక్రమాలు ఉంటాయి భక్తులకు అన్నదానం కూడా చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సౌమిత్రి వేణు మాధవ్,శ్రావణ్ కుమార్ కమిటీ చైర్మన్ పల్లా మురళి సదా లక్ష్మి, శరత్,వికాస తరంగిణి బాధ్యులు సాదుల సుగుణాకర్ సునీత స్వరూప మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య అర్చకులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలి

## జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్



**మంథని, (జనంసాక్షి ) :** మహాత్మా గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో కూలీల సంఖ్యను పెంచే విధంగా చర్యలు చేపట్టాలని క్షేత్ర సహాయకులను జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ ఆదేశించారు. పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్లో గురువారం ఆయన ఆధ్వర్యంలో మంథని క్లస్టర్ కు చెందిన మంథని ముత్తారం రామగిరి కమాన్పూర్ పాలకుర్తి అంతర్గాం మండలాలకు చెందిన క్షేత్ర సహాయకుల సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సమావేశంలో లేబర్ మొబిలైజేషన్ సగటు వేతనం, నర్సరీలపై, ఉపాధి హామీ పనులపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ క్షేత్ర సహాయకులకు పలు సూచనలు అందజేశారు. ఈ సమావేశంలో ఏపీడి సత్యనారాయణ, జిల్లా అంబుడ్స్మెన్ శరత్, కమాన్పూర్ ఎంపీడీవో కే శ్రీనివాస్, ఏపీవో, టిఏ జెఇ , మంథని క్లస్టర్ లోని క్షేత్ర సహాయకులు పాల్గొన్నారు.

# ఇసుక డంపులను సీజ్

## చేసిన అధికారులు

**మంథని, (జనంసాక్షి ) :** పెద్దపల్లి జిల్లా మంథని తహశీల్దార్ఆదేశాల మేరకు సిరిపురం బ్యారేజ్ రోడ్ లో అక్రమంగా గుర్తు తెలియని వ్యక్తులచే నిల్వ చేయబడిన సుమారు 25 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక డంపును రెవెన్యూ అధికారులు గురువారం సీజ్ చేసి గ్రామ పంచాయితీ కార్యాలయం సిరిపురం కు తరలించి గ్రామ కార్యదర్శి కి కస్టడీ నిమిత్తం అప్పగించారు. ఇట్టి ఇసుక రక్షణ నిమిత్తం స్థానిక స్థానిక ఎస్సైకి సమాచారం అందించినట్లు వారు తెలిపారు



## ఆర్జీ-2 ఏరియా ఉద్యోగులకు ఆరోగ్య, శిక్షణ వివరాలు అన్‌లైన్‌పై అవగాహన



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 21 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ-2 ఏరియాలో ఉద్యోగులకు ఆరోగ్య, శిక్షణ వివరాలను అన్ని విభాగాల ఉద్యోగులకు డీజీఎం (ఐటీ) హరిశంకర్, ఎస్ఓటుజీఎం బచ్చ రవీందర్‌లు అన్‌లైన్ విధానంపై అవగాహన కల్పించారు. గురువారం జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు అన్ని విభాగాల ఉద్యోగులకు మెడికల్, శిక్షణ వివరాలను ఆన్‌లైన్ విధానంపై డీజిఎం అవగాహన కల్పించారు. ఐఎన్ఈ, పీఎంఈ, వీటీసీ శిక్షణ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విధానాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గతంలో మాదిరిగానే ఇకపై వివరాలు ఉద్యోగుల వివరాలు ఆన్‌లైన్ పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) జీ. రాజేంద్ర ప్రసాద్, మెడికల్ సూపరింటెండెంట్ డా॥ మహిపాల్, ఎంవీటిసి మేనేజర్ శ్రీరంగారెడ్డి, మేనేజర్ ఐటి నారాయణ, సీనియర్ ఐటి ప్రోగ్రాం రేష్మా, ఈఈ (సీవీల్) ప్రతాపగిరి రాజు, సంక్షేమాధికారులు సురేందర్, సంబంధిత విభాగాల సీనియర్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సీహెచ్‌పీలోని సమస్యలను పరిష్కరించాలి

### ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజరత్నం



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 21 (జనంసాక్షి) :** సింగరేణి ఓసీపీ-3 సీహెచ్‌పీలో పెండింగు సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజరత్నం, బ్రాంచి అసిస్టెంట్ సెక్రటరీ గంధం సాంబశివరావులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. గురువారం సీహెచ్‌పీని సందర్శించి కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకుని మాట్లాడారు. సీహెచ్‌పీలో ఫైర్ కోల్‌తో కార్మికులు ఇబ్బందీ పడుతున్న యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యహరిస్తున్నారన్నారని అన్నారు. బంకర్‌లో ఫైర్ కోల్ మండుతున్న, ఫ్లో ఫీ దర్‌లో వాటర్ సంప్ నిండి నీరు నిలిచిపోయిన, ఫైలెట్ క్వారీలో ఫైర్ కోల్ వేట్టింగ్ చేయకుండా వచ్చి ఫీడర్‌లో పోయడంవల్ల కార్మికులకు శ్వాస తీసుకోవడం చాలా ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని, యాజమాన్యం కేవలం ఉత్పత్తి మీద ఉన్న శ్రద్ధ కార్మికుల రక్షణ పై లేదని ఎద్దేవా చేశారు. ఫీడర్ క్యాబిన్‌లో ఎసీలు లేక కార్మికులు ఫీడర్ నడపలేకున్న యాజమాన్యం లెటర్ రూపంలో బెదిరిస్తూ బలవంతంగా పని చేయిస్తుందన్నారు. రాబోయే మూడు రోజుల సమయంలో ఈ సమస్యలు పరిష్కరించకుంటే సోమవారం నుండి ఏఐటీయూసీ అధ్వర్యంలో నిరసన చేయనున్నామని, దానివల్ల కూడా యాజమాన్యంలో స్పందన రాకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సెక్రటరీ సెగ్గాం శంకర్, అసిస్టెంట్ సెక్రటరీ అల్లి రమేష్, రాజ్ కుమార్, సమ్మయ్య, కిషోర్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సుదర్శన హెూమం పూజలో పాల్గొన్న డైరెక్టర్ దంపతులు, జీఎం దంపతులు



**యైటింక్లయిన్ కాలనీ మార్చి 21 (జనంసాక్షి) :** శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో బాగంగా గురువారం రోజున నిర్వహించిన కార్యక్రమాలలో వాస్తు పూజా, నిత్యహవనము, సుధర్శన హెూమము ఘనంగా నిర్వహించారు. సుధర్శన హెూమము పూజా కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్వికే శ్రీనివాస్-కళ్యాణి దంపతులు, ఏరియా జనరల్ మేనేజర్ ఎల్.వి. సూర్యనారాయణ మాలతీ సూర్యనారాయణ దంపతులు, ఆర్జీ -1 జీఎం చింతల శ్రీనివాస్‌లక్ష్మి దంపతులు పాల్గొన్నారు. వేద పండితులు బృందం శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉద్యోగులపై నిండుగా ఉండి సింగరేణి సంస్థ మంచి ఉత్పత్తి ఉత్పాదకత సాధించి ఉద్యోగులు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమములో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు ఎస్ఓటుజీఎం బచ్చ రవీందర్, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ నూతన కార్యవర్గం నియమాకం



**మల్లాపూర్ మార్చి 21 (జనం సాక్షి)** మల్లాపూర్ మండలంలో అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ అసోసియేషన్ మల్లా పూర్ మండలం లోని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షురాలు మేకల సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో జరిగింది ఇందులో మండల కమి టీ మండలంలో ని నూతన కమిటీని నియమించడం జరిగింది. అధ్యక్షులుగా అల్లాడి శ్యామల, కార్యదర్శి కైరి లావణ్య ఎన్నుకొని కార్యవర్గాన్ని నియమించారు

## శైలేందర్ సింగ్ కు నివాళు లర్పించిన మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సోదరుడు ఠాగూర్ శైలేందర్ సింగ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి గురువారం తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హజరై శైలేందర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు




## పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గా తాల్ల తిరుపతి



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామ పంచాయతీ పరిధిలోని తెనుగు పల్లె గ్రామానికి చెందిన తాళ్ళ తిరుపతి డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గురువారం కమాన్ పూర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మత్స్య కారుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని , మత్స్యకారుల అభివృద్ధికి పాటుపడుతానని వెల్లడించారు. తన నియామకానికి ప్రధానంగా కృషి చేసిన కమాన్ పూర్ , రామగిరి మండలాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల అధ్యక్షులకు, సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా మత్స్యకార పారిశ్రామిక సంఘం డైరెక్టర్ గా ఏకగ్రీవంగా ఎన్నికవడం పట్ల జిల్లాలోని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు.

## నివాళులు అర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపెల్లి జిల్లా మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ పోతారవేని క్రాంతి కుమార్ తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా గురువారం వారి చిత్రపటానికి ముదిరాజ్ సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్ ముదిరాజ్, ఫిషర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కనకయ్య ముదిరాజ్ , ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులు రేండ్ల పోతరాజు ముదిరాజ్ , ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం ముదిరాజ్, రాష్ట్ర యువజన ఉపాధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ ముదిరాజ్, నీలం శ్రీనివాస్ ముదిరాజ్, మండల అధ్యక్షుడు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను సందర్శించిన సీపీ శ్రీనివాస్




**గోదావరిఖని, మార్చి 21, (జనంసాక్షి):** పదవ తరగతి పరీక్షలు ప్రారంభంకావడంతో పరీక్షా కేంద్రాలను రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా గోదావరిఖనిలోని ప్రభుత్వ బాలికల పాఠశాల, సేక్రెడ్ హార్ట్ హైస్కూల్‌లోని పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు పరీక్షలు సజావుగా జరిగేందుకు అధికారులు తీసుకుంటున్న చర్యలపై పోలీస్ కమిషనర్ పర్యవేక్షంచారు. పదవతరగతి పరీక్షలను పురస్కరించుకొని పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాల పరిసరాలపై పోలీసులతో పాటు, ఇన్విజిలెటర్లు దృష్టి పెట్టాలని, పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు. రామగు ండం పోలీస్ కమీషనరేట్ వ్యాప్తంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎక్కువ మంది గుమిగూడవద్దని సూచించారు. పరీక్షలు జరిగే సమ యంలో పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహి ంచాలని సూచించారు. అధికారులు ఎవరైనా సరే పూర్తిగా తనిఖీ చేశాకే కేంద్రం లోపలికి అనుమతించాలని అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి సూచించారు. పదవతరగతి పరీక్షలు కోసం పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని, పరీక్ష సమయం కన్నా గంట ముందు పరీక్ష కేంద్రాల చుట్టూ పోలీస్ వారు తనిఖీ చేయడం జరుగుతుంది అన్నారు. ప్రశ్నపత్రాలు తీసుకు వెళ్ళడం ఎగ్జామ్ పూర్తయిన తర్వాత జవాబు పత్రాలను తిరిగి పోలీస్ స్టేషన్ తీసుకువచ్చే వరకు పోలీసు భద్రత ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద కూడా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని, విద్యార్థులు ఎవరు కూడా పరీక్షలు పూర్తి అయ్యేంతవరకు ఎవరు మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా సహజంగా పరీక్షలకు హాజరై రాయాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల్లోకి ఎలాంటి సెల్ ఫోన్ ఇతరత్రా ఎలక్ట్రానిక్ పరికరాలను వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రాసేనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఈ మల్లయ్య ను అభినందించిన ప్రజలు

**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చెడిపోవడంతో వెంటనే స్పందించిన ఏ ఈ చిన్నాల మల్లయ్య దగ్గరుండి మరి రిపేర్ చేయించడం పై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎస్ ఎస్ 6 మంథని 100 కె వి ఏ 11 కెవి ఫ్యూజ్ 11 కె.వి సైడ్ ఫేస్ కాయిల్స్ పూర్తిగా పంచర్ అవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. డి టి ఆర్ ఫెయిల్ ట్రాన్స్ఫార్మర్ తీగలపై కోతి పడి ట్రాన్స్ఫార్మర్ బర్న్ కావటంతో ఆయిల్ లీకేజ్ వల్ల కాయిల్స్ మొత్తం కాలిపోయాయని ఏయ్ మల్లయ్య తెలిపారు. వినియోగదారుల ద్వారా సమాచారం అందుకున్న వెంటనే తమ సిబ్బందితో అక్కడికి చేరుకున్న ఉదయం 9 గంటల నుండి నాలుగు గంటల వరకు అక్కడే ఉండి బాగు చేయించడం పట్ల విద్యుత్ వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు. ట్రాన్స్ఫార్మర్ నుండి ఆయిల్ పూర్తిగా లీక్ కావడం మూలంగా ఈ పరిస్థితి ఏర్పడిందని ఏఈ తెలిపారు. చెడిపోయిన ట్రాన్స్ఫారం బదులు మరొక ట్రాన్స్ఫార్మర్ను తెచ్చిశంకర్ రవి జగన్ సందీప్ లు ఏడు గంటలు కష్టపడి కొత్త ట్రాన్స్ఫార్మర్ బిగించారు.